మెరుగైన వైద్యమందించాలి

డీఎంహెచ్‌వో హరీశ్‌రాజ్

సిబ్బందితో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో హరిశ్‌రాజ్

లక్షెట్టిపేట, అక్టోబర్ 8 : దవాఖానలకు వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి హరీశ్‌రాజ్ అన్నారు. మంగళవారం వెంకట్రావ్‌పేట పీహెచ్‌సీని ఆయన సందర్శించారు. వైద్య సేవల గురించి ఆరా తీశారు. రిజిస్టర్లు తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపట్ల గ్రామీణ ప్రాంతాల్లోని సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. చందారంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ అనిల్‌కుమార్, ఫయాజ్ ఉన్నారు.

కుమ్రం భీం వర్ధంతి పోస్టర్ల ఆవిష్కరణ

భీం వర్ధంతి పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఐటీడీఏ పీవో, ఉత్సవ కమిటీ నాయకులు

కెరమెరి, అక్టోబర్ 8 : ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయంలో కుమ్రం భీం 84వ వర్ధంతి వేడుకల కరపత్రాలు, పోస్టర్‌లు, ఆహ్వాన పత్రికలను పీవో ఖుష్బూ గుప్తా మంగళవారం ఉత్సవ కమిటీ నాయకులతో కలిసి విడుదల చేశారు. పీవో మాట్లాడుతూ భీం వర్ధంతి, దర్బార్ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. వేడుకలను విజయవంతం చేసేందుకు ఆదివాసీ నాయకులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెరమెరి ఎస్ఐ గుంపుల విజయ్, కుమ్రం భీం ఉత్సవ కమిటీ చైర్మన్ పెందోర్ రాజేశ్వర్, కన్వీనర్ పెందోర్ మోతీరాం, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సమర్థవంతంగా నిర్వహించాలి

నస్పూర్, అక్టోబరు 8 : ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ మోతీలాల్, డీఆర్‌డీవో కిషన్, జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మరావుతో కలిసి సమావేశం నిర్వహించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏ రకం ధాన్యం క్వింటాలుకు రూ. 2,320, సాధారణ రకానికి రూ. 2,300 మద్దతు ధర చెల్లిస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు సమయంలో తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. రైతుల కోసం అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రసీదు

మాట్లాడుతున్న కలెక్టర్ కుమార్ దీపక్

కనుల పండువగా బతుకమ్మ వేడుకలు

శ్రీరాంపూర్ : బతుకమ్మ వేడుకల్లో ఉద్యోగినులు, జీఎం దంపతులు

మందమర్రిలో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సేవా సమితి అధ్యక్షురాలు స్వరూపారాణి దేవేందర్ దంపతులు

తాండూర్: మాదారం టౌన్‌షిప్‌లో ఏర్పాట్లను పరిశీలిస్తున్న సింగరేణి అధికారులు, నాయకులు

శ్రీరాంపూర్, అక్టోబర్ 18 : శ్రీరాంపూర్ ఏరియా జీఎం ఆఫీస్ ముందు సెంట్రల్ నర్సరీలో మంగళవారం సాయంత్రం ఉద్యోగినులు బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. సేవా సమితి అధ్యక్షురాలు రాధాకుమారి, జీఎం సంజీవరెడ్డి వేడుకలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీవైజీఎం రాజేశ్వర్‌రావు, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కే బాజీసైదా, అధికారుల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, ఏజీఎం మురళీధర్, పీవో శ్రీనివాస్, ఏవీ రెడ్డి, పర్చేజ్ డీవైజీఎం చంద్రశేఖర్, ఏజెంట్లు ఏవీ రెడ్డి, ఉద్యోగినులు అరుణ, అఖిల ప్రియ, సూర్యలక్ష్మి, సుజాత, సుధా, రాజేశ్వరి, సీనియర్ పీవో కాంతారావు పాల్గొన్నారు.

మందమర్రిలో ఫ్యామిలీ డే వేడుకలు

మందమర్రి, అక్టోబర్ 8: పట్టణంలోని సీఈఆర్ క్లబ్‌లో సింగరేణి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన బతుకమ్మ ఆటా పాట ఫ్యామిలీ డే వేడుకలు ఆకట్టుకున్నాయి. సింగరేణి మందమర్రి ఏరియా జీఎం జీ.దేవేందర్, సేవా సమితి అధ్యక్షురాలు స్వరూపారాణి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఉత్తమ బతుకమ్మలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం రాజేశ్వర్ రెడ్డి, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, డీవైపీఎం ఎండీ.ఆసీఫ్, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, అన్ని గనుల అధికారులు పాల్గొన్నారు.

రేపు మాదారం టౌన్‌షిప్‌లో బతుకమ్మ వేడుకలు

తాండూర్, అక్టోబర్ 8 : బెల్లంపల్లి ఏరియా తాండూర్ మండలంలోని మాదారం టౌన్‌షిప్‌లోని కోదండ రామాలయ ప్రాంగణంలో ఈ నెల 10 గురువారం సాయంత్రం సింగరేణి ఆధ్వర్యంలో ఫ్యామిలీ డే సద్దుల బతుకమ్మ వేడుకలను నిర్వహించనున్నట్లు ఎస్వోటూ జీఎం రాయమల్లు, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి తెలిపారు. ఏర్పాట్లను గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు బయ్య మొగిలి, ఐఎన్టీయూసీ సెంట్రల్ కమిటీ మెంబర్ మందనపు రామారావు, సివిల్ డిపార్ట్‌మెంట్ అధికారి శ్రీనివాసులతో కలిసి పరిశీలించారు.

10న కృష్ణాకాలనీలో బతుకమ్మ వేడుకలు

శ్రీరాంపూర్, అక్టోబర్ 8 : ఈ నెల 10న శ్రీరాంపూర్ ఏరియా కృష్ణాకాలనీలోని శాంతి స్టేడియంలో సద్దుల బతుకమ్మ వేడుకలు, ఫ్యామిలీ డే వేడుకలు నిర్వహించనున్నట్లు డీవైజీఎం అరవిందరావు పేర్కొన్నారు. శ్రీరాంపూర్ ఏరియా స్థాయి బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తామని తెలిపారు. ఏరియా ఉద్యోగులు, కార్మిక కుటుంబాలు పాల్గొనాలని కోరారు.

గనులపై వైభవంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు

శ్రీరాంపూర్, అక్టోబర్ 8 : శ్రీరాంపూర్ ఏరియా ఎస్ఆర్పీ 1, ఆర్కే 7, ఆర్కే న్యూటెక్ గనులపై మంగళవారం దేవీ నవరాత్రుల ఉత్సవాల్లో భాగం శాంతి హోమాలు, చండీయాగాలు ఘనంగా జరిగాయి. శ్రీరాంపూర్ ఆర్కే న్యూటెక్‌పై మైసమ్మ ఆలయంలో నిర్వహించిన శాంతి హోమంలో జీఎం సంజీవరెడ్డి, సేవా అధ్యక్షురాలు రాధాకుమారి, ఏజెంట్ మాలోత్ రాముడు లీలావతి, మేనేజర్ స్వామిరాజు దంపతు, సేఫ్టీ ఆఫీసర్ కొట్టె రమేశ్ దంపతులు పాల్గొని పూజలు చేశారు. ఏఐటీయూసీ అధ్యక్షుడు సీతారామయ్య, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి వీరభద్రయ్య, సమ్మయ్య, మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు, టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే సురేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు పెట్టం లక్ష్మణ్ పాల్గొని పూజలు చేశారు. హెచ్ఎంఎస్ రియాజ్ అహ్మద్ ఆలయాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి ఆకుల లక్ష్మణ్, ఏజెంట్ ఏవీ రెడ్డి, హెల్త్ ఆఫీసర్ లోకనాథ్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు విజిత్‌రావు, టీబీజీకేఎస్ నాయకులు అన్వేష్‌రెడ్డి, పొగాకు రమేశ్, పాగంటి సత్తయ్య, జైపాల్‌రెడ్డి, బుద్ధి ప్రసాద్, సుధాకర్, రాజ్‌కుమార్, రాజానాయక్, మేనేజర్లు పాల్గొన్నారు.

కాసిపేట 2 ఇంక్లైన్ గనిపై పూజలు చేస్తున్న అధికారులు, నాయకులు

రెబ్బెన : పూజలు చేస్తున్న బెల్లంపల్లి ఏరియా జీఎం శ్రీనివాస్

ఆర్కే 7, ఎస్ఆర్పీ 1పై చండీ యాగాలు

శ్రీరాంపూర్ ఎస్ఆర్పీ 1, ఆర్కే 7గనులపై మైసమ్మ ఆలయాల్లో చండీయాగాలు నిర్వహించారు. ఆర్కే 7గనిపై ఏజెంట్ రామడు, మేనేజర్ తిరుపతి, ఏఐటీయూసీ ఉపాధ్యక్షుడు కిషన్‌రావు దంపతులు పూజలు చేశారు. మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు, టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి సురేందర్‌రెడ్డిలు పూజలు చేశారు. అనంతరం అన్నదానం చేశారు. ఎస్ఆర్పీ 1గనిపై మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. మేనేజర్ విజయ్‌కుమార్, ఏజెంట్ గోపాల్ సింగ్, ఆలయ కమిటీ సభ్యులు సారయ్య, టీబీజీకేఎస్ నాయకులు రాజానాయక్, గురుమూర్తి, శ్రీనివాస్, జగదీశ్, మారం శ్రీనివాస్, నులిగొండ తిరుపతి, వికాస్, రాజేశం, సతీశ్, స్వామి, పాల్గొన్నారు.

కాసిపేట 2 గనిపై శాంతి హోమం

కాసిపేట, అక్టోబర్ 8 : మందమర్రి ఏరియాలోని కాసిపేట 2 ఇంక్లైన్ గని ఆవరణలో కొలువైన శ్రీ మైసమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో శాంతి హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి జీఎం దేవేందర్, గని మేనేజర్ లక్ష్మీనారాయణ, పలువురు అధికారులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

కుంకుమ పూజలు, అన్నదానం

రెబ్బెన, అక్టోబర్ 8: గోలేటిటౌన్‌షిప్‌లోని బస్టాండ్ ఏరియాలో యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గదేవి మండపం వద్ద మంగళవారం కుంకుమ పూజ, హోమం నిర్వహించి అన్నదానం చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. బెల్లంపల్లి ఏరియా జీఎం శ్రీనివాస్, ఏరియా ఇంజినీర్ భీంరావుజాడే పూజలు చేశారు.

ఏరియా వర్క్‌షాప్ లో పూజలు అన్నదానం

బెల్లంపల్లి ఏరియా లోని ఏరియా వర్క్ షాప్ లోని దుర్గదేవి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు, అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం శ్రీనివాస్, ఎస్వోటూజీఎం రాజమల్లు, ఏరియా ఇంజినీర్ భీంరావుజాడే, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్.తిరుపతి, ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు పేరం శ్రీనివాస్, పర్సనల్ మేనేజర్ రెడ్డి మల్ల తిరుపతి, డీజీఎం(ఐఈడీ) ఉజ్వల్‌కుమార్‌బెహారా, డీజీఎం(వర్క్‌షాప్) కృష్ణ మూర్తి, ఇంజనీర్ నరేశ్, ఏరియా ఫిట్ కార్యదర్శి అశోక్, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి వసీం, ఆలయ కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ, సురేశ్, చంద్రయ్య, ఏరియా ఉన్న తాధికారులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అధికారులతో జీఎం సమీక్ష

శ్రీరాంపూర్, అక్టోబర్ 8 : శ్రీరాంపూర్ ఏరియా అధికారులతో మంగళవారం జీఎం సంజీవరెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. శ్రీరాంపూర్ ఏరియా గనులు, డిపార్ట్‌మెంట్‌ల్లో మల్టీ డిపార్ట్‌మెంట్ కమిటీల సమావేశాలు నిర్వహించి కార్మికులకు రక్షణపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం సత్యనారాయణ, అధికారుల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, పీవో శ్రీనివాస్, ఏజెంట్ ఏవీరెడ్డి, గోపాల్‌సింగ్, రాముడు, శ్రీధర్, డీవైజీఎం చిరంజీవులు, రవీందర్, రాజేశ్వర్‌రావు, ఈఈ చంద్రశేఖర్, సర్వే ఆఫీసర్ వెంకటేశం, అన్ని గనుల మేనేజర్లు పాల్గొన్నారు.

హామీల అమలుకు కృషి చేస్తాం

శ్రీరాంపూర్, అక్టోబర్ 8 : గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీ ఇచ్చిన హామీల అమలుకు కృషి చేస్తామని అధ్యక్షుడు సీతారామయ్య పేర్కొన్నారు. మంగళవారం శ్రీరాంపూర్ ఆర్కే 5గనిపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కొన్ని సంఘాలు కార్మికులకు ఇచ్చిన 33 శాతం లాభాల వాటాపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని పేర్కొన్నారు. యాజమాన్యం దృష్టికి స్ట్రక్చర్ సమావేశంలో అన్ని కార్మికుల సమస్యలన్నీ ముందు ఉంచుతామన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ ప్రధాన కార్యదర్శి వీరభద్రయ్య, ముస్కె సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి బాజీసైదా, ఏరియా కార్యదర్శి ప్రసాద్‌రెడ్డి, పిట్ కార్యదర్శి నర్సింగారావు, రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్‌ఖాన్, నాయకులు సత్తిరెడ్డి, మల్లేశ్, దేవేందర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ప్రొఫెసర్‌బాలగోపాల్‌కు నివాళి

శ్రీరాంపూర్, అక్టోబర్ 8 : ప్రజల మధ్య భౌతికంగా లేనప్పటికీ, ప్రజల కనీస హక్కుల సాధన కోసం పోరాడిన ప్రొఫేసర్ కే బాలగోపాల్ మహా మనిషి అని తెలంగాణా సింగరేణి ఉద్యోగుల సంఘం (టీఎస్‌యూఎస్) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీరటి రాజన్న అన్నారు. మంగళవారం శ్రీరాంపూర్ ఎస్ఆర్పీ 3గనిపై ఉపాధ్యక్షుడు జైపాల్ సింగ్ అధ్యక్షతన బాలగోపాల్ వర్ధంతిని నిర్వహించారు. పౌర హక్కుల కోసం ఉద్యమాలే ఊపిరిగా పోరాడారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూఎస్ నాయకులు సమ్ము రాజయ్య, డీ సత్యనారాయణ, శ్రీధర్, మల్లేశ్, శ్రీనివాస్, విజయ్, సాంబయ్య, చంద్రయ్య పాల్గొన్నారు.

ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి

తిర్యాణి, అక్టోబర్ 8: తిర్యాణి మండలంలోని ఉపరితల బొగ్గు గనుల్లో స్థానిక నిరుద్యోగ ఆదివాసీ యువతీ యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించాలని సింగరేణి అధికారులను ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) డివిజన్ అధ్యక్షుడు గెడం సుభాష్, మండల అధ్యక్షులు తొడసం భాస్కర్‌కోరారు. మంగళవారం గోరేటిలోని జీఎం కార్యాలయాన్ని సందర్శించి వినతి పత్రం అందజేశారు. మండలంలోని గిరిజన పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని, పేదరికం, తల్లిదండ్రులు లేని పిల్లలను ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ, ఆదివాసి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

సింగరేణి ఉద్యోగాల్లో రాష్ట్ర స్థాయి ర్యాంక్

ఎల్ ప్రసాద్

దహెగాం,అక్టోబర్ 8: మారుమూల గ్రామమైన ఖర్జీ గ్రామానికి చెందిన లంగారి ప్రసాద్‌కు సింగరేణి ఉద్యోగాల్లో రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించాడు. సింగరేణి కాలరీస్ కంపెనీలో అసిస్టెంట్ ఫోర్మెన్ ట్రెయినీలో పరీక్ష రాయగా మంగళవారం వెలువడిన ఫలితాల్లో మొదటి ర్యాంకును సాధించాడు. ఖర్జీ గ్రామానికి చెందిన లంగారి రుషి,శారదల కుమారుడు చిన్నప్పటి నుంచి చదువుపై మక్కువతో ఉండే వాడు. రాష్ట్ర స్థాయిలో ర్యాంక్ సాధించడంతో పలువురు అభినందించారు.

వాణిజ్య

సామ్‌సంగ్ టాప్

న్యూఢిల్లీ, అక్టోబర్ 8: స్మార్ట్‌ఫోన్ల తయారీ సంస్థ సామ్‌సంగ్ మరోసారి సత్తాను చాటింది. ప్రస్తుత పండుగ సీజన్ తొలి విడుతలో కంపెనీ మొబైళ్లకు కొనుగోలుదారుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సీజన్‌లో అమ్ముడైన ఫోన్లలో 20 శాతం మార్కెట్ వాటాతో సామ్‌సంగ్ తొలిస్థానంలో నిలిచిందని టెక్ ఇన్‌సైట్స్ విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. అలాగే సెప్టెంబర్ 26 నుంచి అక్టోబర్ 6 వరకు కేవలం 11 రోజుల్లోనే 10 లక్షలకు పైగా ఐఫోన్లు కొనుగోలు చేశారు. అత్యధికంగా అమ్ముడైన ఫోన్లలో గెలాక్సీ ఎం35, గెలాక్సీ ఎస్23, గెలాక్సీ ఏ14, గెలాక్సీ ఎస్23 ఎఫ్ ఈలు ఉన్నాయి. బిగ్ బిలియన్ డేస్ పేరుతో ఫ్లిప్‌కార్ట్ ప్రత్యేక ఆఫర్లు ప్రకటించగా, అమెజాన్ ఇండియన్ ఫెస్టివల్ పేరుతో ఆఫర్లను తీసుకొచ్చాయి.

టాటా టెక్నాలజీస్‌తో బీఎండబ్ల్యూ జట్టు

ముంబై, అక్టోబర్ 8: టాటా టెక్నాలజీస్, బీఎండబ్ల్యూ గ్రూప్ జట్టు కట్టాయి. మంగళవారం తమ జాయింట్ వెంచర్ (జేవీ)ను అధికారికంగా ప్రకటించాయి. బీఎండబ్ల్యూ టెక్ వర్క్స్ ఇండియా పేరిట ఈ జేవీని తెచ్చారు. సాఫ్ట్‌వేర్ డిఫైన్డ్ వెహికిల్స్ (ఎస్‌డీవీ)సహా ఆటోమోటివ్ సాఫ్ట్‌వేర్, ఐటీ వ్యాపారం కోసం డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్ సొల్యూషన్స్‌ను ఇది అభివృద్ధి చేయనున్నది. కాగా, 100 మంది ఉద్యోగులతో ఇది మొదలు కానున్నది. పుణె, బెంగళూరు, చెన్నై ఆధారంగా కార్యకలాపాలు సాగుతాయి.

ఎఫ్ఎంసీజీపై పామాయిల్ పిడుగు

న్యూఢిల్లీ, అక్టోబర్ 8: అంతర్జాతీయ మార్కెట్లో భగ్గుమంటున్న పామాయిల్ ధరలు దేశీయ ఎఫ్ఎంసీజీ రంగ సంస్థల లాభాలపై తీవ్రస్థాయిలో ప్రభావం చూపనున్నది. సెప్టెంబర్ త్రైమాసికంలో ఆయా సంస్థల లాభాలు భారీగా తగ్గే అవకాశాలున్నాయని సర్వే వెల్లడించింది. ఒకవైపు పామాయిలు ధరలు, మరోవైపు ఉత్పత్తి వ్యయం, ప్రకటనలకోసం అధికంగా నిధులు వెచ్చించడంతో మార్జిన్లు, లాభాలపై ప్రతికూల ప్రభావం పడనున్నది. గోద్రెజ్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్, డాబర్, మారికోలు తమ లాభాలు ఏడాది కనిష్ఠ స్థాయికి పడిపోయే అవకాశాలున్నాయని పేర్కొన్నాయి.

హైదరాబాద్‌లో 'రియల్' డౌన్

19 శాతం తగ్గిన ఇండ్ల అమ్మకాలు దేశీయ ప్రధాన నగరాల్లోనే అత్యధికం

జూలై-సెప్టెంబర్‌లో 11,564 యూనిట్లకే పరిమితం ప్రాప్‌టైగర్ తాజా సర్వేలో వెల్లడి

న్యూఢిల్లీ, అక్టోబర్ 8: రాష్ట్ర రియల్ ఎస్టేట్ మార్కెట్ మందగమనంలోకి జారుకున్నది. హైదరాబాద్‌లో వరుసగా పడిపోతున్న ఇండ్ల అమ్మకాలు దీన్నే సూచిస్తున్నాయి మరి. ఈ ఏడాది జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలోనూ గృహ విక్రయాలు నీరసంగానే సాగాయి. ప్రముఖ రియల్ ఎస్టేట్ బ్రోకరేజీ వేదిక ప్రాప్‌టైగర్.కామ్ మంగళవారం దేశీయ రెసిడెన్షియల్ మార్కెట్‌పై 'రియల్ ఇన్‌సైట్' పేరిట విడుదల చేసిన నివేదిక ప్రకారం.. గత నెల సెప్టెంబర్‌తో ముగిసిన 3 నెలల్లో హౌజింగ్ సేల్స్ ఏకంగా 19 శాతం దిగజారాయి. దేశంలోని 7 ప్రధాన నగరాల్లో ఇదే అత్యధికం కావడం గమనార్హం. నిరుడు జూలై-సెప్టెంబర్‌లో 14,191 యూనిట్ల అమ్మకాలు జరిగాయి. ఈ ఏడాది ఇదే సమయంలో 11,564 యూనిట్లకే పరిమితమయ్యాయి.



బయ్యర్లలో తగ్గిన ఆసక్తి

గత ఏడాదిదాకా హైదరాబాద్‌లో పరుగులు పెట్టిన స్థిరాస్తి మార్కెట్.. ఇప్పుడు పడకేసింది. ప్రస్తుతం కొనుగోలుదారుల్లో ఇండ్లను కొనాలన్న ఆసక్తే కనిపించట్లేదని వ్యాపారులు చెప్తున్నారు. మార్కెట్‌లో నెలకొన్న ఇబ్బందికర పరిస్థితులు ఒక కారణమైతే.. రుణ లభ్యత కఠినం కావడం మరో కారణమని వారు అంటున్నారు. కాగా, పరిస్థితులు ఇలాగే సాగితే కేవలం నిర్మాణ రంగమేగాక, దాని అనుబంధ రంగాలూ సంక్షోభంలోకి జారుకుంటాయని ఇండస్ట్రీ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

హైడ్రా ఎఫెక్ట్

రాష్ట్ర రియల్ ఎస్టేట్ రంగంలో హైడ్రా ప్రకంపనల్ని సృష్టిస్తున్నది. హైదరాబాద్‌లో తెచ్చిన హైడ్రా.. ఇతర నగరాల్లోని లావాదేవీలపైనా గట్టి ప్రభావాన్నే చూపుతున్నది. ఇక రాజధాని లోనైతే హైడ్రా దెబ్బకు బయ్యర్లు.. ముఖ్యంగా ఎగువ మధ్యతరగతి వర్గాలు ఇండ్లు, ఫ్లాట్లు, ప్లాట్లు కొనాలనే ఆలోచనే వాయిదా వేసుకుంటున్నారు. దీంతో కొత్త నిర్మాణాలన్నీ ఆగిపోయాయి. ఇప్పటికే పూర్తయిన ఇండ్లనూ కొనే వారు లేకపోవడంతో పెట్టిన పెట్టుబడుల్ని రాబట్టుకొనేందుకు తక్కువ ధరలకు ఇస్తామన్నా ఆదరణే కరువైపోయింది. ఫలితంగా రియల్టర్లు ఆందోళన, ఆవేదన చెందుతున్నారు.

దేశవ్యాప్తంగా..

హైదరాబాద్‌సహా మొత్తం దేశంలోని 8 ప్రధాన నగరాల్లో ప్రాప్‌టైగర్.కామ్ తాజా సర్వే జరిగింది. ఇందులో ఢిల్లీ-ఎన్‌సీఆర్ మినహా మిగతా 7 నగరాల్లోనూ హౌజింగ్ సేల్స్ పతనమైనట్టు స్పష్టమైంది. అయితే టాప్-7 నగరాల్లో హైదరాబాద్‌లోనే అత్యధికంగా ఇండ్ల అమ్మకాలు తగ్గినట్టు తేలింది. కాగా, ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో 29 శాతం విక్రయాలు పెరిగాయి. గతంతో పోల్చితే 7,800 యూనిట్ల నుంచి 10,098 యూనిట్లకు ఎగిశాయి. కోల్‌కతాలో గరిష్ఠంగా 22 శాతం క్షీణించాయి. 3,607 యూనిట్ల నుంచి 2,796 యూనిట్లకు పడిపోయాయి. ఇక బెంగళూరులో 11 శాతం, అహ్మదాబాద్‌లో 9 శాతం, చెన్నైలో 8 శాతం, పుణెలో 3 శాతం, ముంబైలో 1 శాతం చొప్పున సేల్స్ దిగజారాయి.

బీవైడీ సరికొత్త ఈవీ

సింగిల్ చార్జింగ్‌తో 530 కిలోమీటర్లు..

న్యూఢిల్లీ, అక్టోబర్ 8: చైనాకు చెందిన ఎలక్ట్రిక్ వాహన తయారీ సంస్థ బీవైడీ..దేశీయ మార్కెట్లోకి మరో మాడల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈమ్యాక్స్ 7 రూ.26.9 లక్షల నుంచి రూ.29.9 లక్షల మధ్యలో లభించనున్నది. వీటిలో ఆరుగురు కూర్చోవడానికి వీలుండే మాడల్ ధర రూ.26.90 లక్షలు, ఏడు సీట్ల మాడల్ ధర రూ.27.50 లక్షలు, సూపరియర్ మాడల్ రూ.29.30 లక్షల నుంచి రూ.29.90 లక్షల మధ్యలో లభించనున్నది. దీంట్లో 55.4 కిలోవాట్ల బ్యాటరీ ప్రీమియం మాడల్ సింగిల్ చార్జింగ్‌తో 420 కిలోమీటర్లు ప్రయాణించనుండగా, అలాగే 71.8 కిలోవాట్ల బ్యాటరీ కలిగిన మాడల్ 530 కిలోమీటర్లు ప్రయాణించనున్నది. 10.1 సెకండ్లలో 100 కిలోమీటర్ల వేగాన్ని అందుకోనున్న ఈ కారు గంటకు 180 కిలోమీటర్లు ప్రయాణించనున్నది. ఆటోమేటిక్ క్లైమెట్ కంట్రోల్, వైర్‌లెస్ చార్జర్, ఎయిర్ ప్యూరిఫైర్, మూడు ఎయిర్‌బ్యాగ్‌లు వంటి ఫీచర్స్ ఉన్నాయి.



ఈ సందర్భంగా బీవైడీఇండియా హెడ్ రాజీవ్ చౌహాన్ మాట్లాడుతూ..దేశీయంగా ప్రవేశపెట్టిన నూతన ఈవీ పాలసీలో ప్రయోజనాలు పొందడానికి దరఖాస్తు చేసుకునే అవకాశాలు లేవని స్పష్టం చేశారు.

ఈసారి కూడా వడ్డీరేట్లు యథాతథమే!

న్యూఢిల్లీ, అక్టోబర్ 8: ఈసారి కూడా రిజర్వుబ్యాంక్ వడ్డీరేట్లను యథాతథంగా ఉంచే అవకాశాలున్నాయి. దేశవ్యాప్తంగా కూరగాయల ధరలు భగ్గుమంటుండటంతో ఆహార ద్రవ్యోల్బణ సూచీ గరిష్ఠ స్థాయిలోనే నమోదవుతుండటంతో బుధవారం ప్రకటించనున్న తన పరపతి సమీక్షలో వడ్డీరేట్లను యథాతథంగా ఉంచే అవకాశాలున్నాయని ఇండస్ట్రీ వర్గాలు అంచనావేస్తున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి మాత్రం వడ్డీరేట్లను అర శాతం తగ్గించేందుకు ఆస్కారం ఉన్నదని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీ ఎండీ, సీఈవో ధీరజ్ రెల్లి తెలిపారు. వరుసగా పది సమీక్షలో వడ్డీరేట్లను ముట్టుకోకపోవడంతో రెపోరేటు 6.50 శాతం వద్ద కొనసాగుతున్నది. దేశ ఆర్థిక వ్యవస్థ ఆందోళనకరంగా ఉండటం, పశ్చిమ దేశాల్లో యుద్ధమేఘాలు కమ్ముకోవడంతో చమురు ధరలు భారీగా పెరిగే అవకాశం ఉన్నదని, ఈ నేపథ్యంలో వచ్చే రెండు సమీక్షల్లో ప్రస్తుత రేట్లను కొనసాగించే అవకాశాలున్నాయన్నారు. తొలి త్రైమాసికంలో వృద్ధి 7.5 శాతం సాధించింది.

హైదరాబాద్‌లో తైవాన్ ఇండస్ట్రియల్ పార్క్

హైదరాబాద్, అక్టోబర్ 8(నమస్తే తెలంగాణ): హైదరాబాద్ శివార్లో ప్రత్యేకంగా తైవాన్ పరిశ్రమ పరిశ్రమల కోసం ప్రత్యేకంగా ఓ ఇండస్ట్రియల్ పార్క్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దండుమల్కాపూర్‌కు సమీపంలో ఈ పార్క్‌ను ఏర్పాటు చేయాలని నిశ్చయించారు. ఇందుకు సంబంధించి తైవాన్ చాంబర్ ఆఫ్ కామర్స్(టీసీసీ) ఉపాధ్యక్షుడు సైమన్ లీ, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి మంగళవారం టీజీఐఐసీ కార్యాలయంలో ద్వైపాక్షిక ఒప్పందంపై సంతకాలు చేశారు. దండుమల్కాపూర్ సమీపంలో ఇప్పటికే ఉన్న 600 ఎకరాల ప్రభుత్వ భూమితోపాటు మరో 400 ఎకరాలు సేకరించి మొత్తం వెయ్యి ఎకరాల్లో ఈ ఇండస్ట్రియల్ పార్క్‌ను ఏర్పాటు చేయాలని గత కేసీఆర్ ప్రభుత్వం ప్రతిపాదనలు చేసింది. తైవాన్ నుంచి రాష్ట్రానికి భారీగా పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ఈ ఒప్పందం చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. హైదరాబాద్‌లో తైవాన్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాట